# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 11 జులై 2025




## ఆదర్శ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్ల పంపిణీ



**చింతపల్లి, జులై 10 (నినాదం)** మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో గురువారం భారత రాష్ట్ర సమితి పార్టీ విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు ఆరెకంటి మురళి మాదిగ తన పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమం లోని వృద్ధులకు గురువారం పండ్లు, బ్రెడ్ తో పాటు భోజన సౌకర్యం కల్పించారు. అనంతరం వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోవింద్ శివ, ఆరెకంటి పృథ్వీరాజ్, ఇరిగి శివ, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ భరోసా పథకం ఫొటోగ్రాఫర్‌లకు అపన్న హస్తం



**కోదాడ(నినాదం):** కుటుంబ భరోసా పథకం ఫోటోగ్రాఫర్ లకు అపన్న హస్తం లాంటిదని, రాష్ట్రవ్యాప్తంగా 138 మందికి ఆర్థిక సాయం అందించారని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు కూకుంట్ల లాలు అన్నారు. గురువారం ప్రమాదానికి గురైన గాయాలైన కోదాడ మండల ఫోటో గ్రాఫర్ శ్యామల సైదులు పులి సైదులు రాజేష్ లకు కుటుంబ భరోసా ద్వారా ఆర్థిక సాయం చెక్కులను అందజేశామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లను అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఫోటోగ్రాఫర్లకు సంబంధించిన ఫోటో కెమెరాలు వీడియో కెమెరాలు సబ్సిడీ రూపంలో అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మల వెంకన్న, గొట్టం రవి, పిల్లుట్ల వెంకన్న, మరికంటి లక్ష్మణ్, చేపూరి లక్ష్మణ, వీరబాబు, అహ్మద్, నాగరాజు, సైదా చారి, విష్ణు, నరసింహరావు, వీరన్న, సైదా, రమేష్, నాగరాజు,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**హుజూర్ నగర్ జూలై 10 ( నినాదం):** హుజూర్నగర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో తన నియోజకవర్గ ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం కింద 60,000 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను టిపిసిసి రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి అజీజ్ పాషా, మండల ప్రధాన కార్యదర్శి సమ్మెట సుబ్బరాజు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్.కె జానీమియాకు అందజేయడం జరిగింది. అజిత్ పాషా మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా నియోజకవర్గం అభివృద్ధి పథంలో తీర్చిదిద్దుతూ ఆపదలో ఉన్నవారికి సీఎం సహాయ నిధి నుండి వైద్య ఖర్చుల నిమిత్తం అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అత్యధికంగా బిల్లులు మంజూరు చేస్తున్న ఘనత మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి దక్కుతుందని వారు ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడ్డు గోవిందరావు బంటు సైదులు మూడో వార్డు భూతి ఇంచార్జి గంజి శివ మచ్చ సంజీవ్ గాంధీ, పోకబత్తిని శ్రీను దగ్గుబాటి నాగరాజు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహను కలిసిన ఎమ్మెల్సీ



**కాగజ్ నగర్, (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర్ రాజా నరసింహ ను హైదరాబాదులోని అయన కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ కలిసి జిల్లాలో ఉన్న సమస్యలపై వర్ష కాలంలో సీజనల్ వ్యాధులపట్ల జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను మంత్రి దామోదర రాజనర్సింహ కి వివరించగా జిల్లాలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ కొమరం భీం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి వేడుకలు

### దేవాలయాల్లో పోటెత్తిన భక్తులు

### భక్తుల పాలాభిషేకం



**వైరా జులై 10 (నినాదం):** వైరా పట్టణంలోని ఐదో వార్డ్ లో సాయి నగర్ లో వేంచేసి ఉన్న షిరిడి సాయిబాబా మందిరంలో గురుపౌర్ణమి వేడుకల ను భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వైరాలోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం గండగల పాడు క్రాస్ రోడ్ లో ఉన్న సాయిబాబా దేవాలయం( చిన్న షిరిడి) నందు భక్తులు గురు పౌర్ణమి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. షిరిడి సాయిబాబా మందిరంలో ఉదయం ఆరు గంటల నుండి కాగడ హారతి విశేష పంచామృత సహిత పండ్ల రసాలు వివిధ నది జలాలతో స్వామివారికి అభిషేకాలు అలంకారాలు అర్చనలు నిర్వహించారు. సాయిబాబా మందిరంలో ఉన్న ఉత్సవ విగ్రహానికి వచ్చిన భక్తులచే పాలాభిషేకం మరియు తీర్థ ప్రసాద వితరణ బాబా వారికి లడ్డు వేలం పాట నిర్వహించారు. 12 గంటలకు మధ్యాహ్న హారతి నిర్వహించారు. మందిరంలో నూకల అన్నపూర్ణ ఆధ్వర్యంలో శ్రీ వాసవి నటరాజ భక్త బృందం వారిచే భజన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు రంగు పట్ల ప్రసాద్ శర్మ, తాటి కొండల ఆదిత్య, అనంతరాయ శర్మ, ఆశిష్ పాండే వచ్చిన భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. గురుపౌర్ణమి విశిష్టతను వివరిస్తూ వ్యాసమహర్షి జన్మదినం గుర్తుగా పౌర్ణమి అంటారని సృష్టికి ఆధారమైన వేదాలను నాలుగు భాగాలుగా సులభతరం చేసి అందించినందుకు వేద మహర్షి వేద వ్యాసు డని పిలవబడతారని తెలిపారు. వ్యాసమహర్షి శ్రీ మహాభారతం భాగవతం అష్టాదశ 18 పురాణాల్లో రచించారని ముఖ్యంగా హిందువులు అందరూ గ్రహించవలసింది. వ్యాసమహర్షి సపనత చిరంజీవి ఒకరిని వీరి అవతారానికి మరణం లేదని వ్యాస పూర్ణమి పర్వదినాన జగద్గురులు చతుర్మాస వ్రతం ప్రారంభం పూజతోనే ప్రారంభిస్తారని తెలిపారు. జీవించి ఉండే శ్రీ వ్యాసమహర్షిని గురు పౌర్ణమి రోజున అందరూ స్మరించాలని పూజించాలని వీరిని ఆరాధించాలని అంతేగాని మన ధర్మానికి సంబంధించిన గురువులుగా భావించకూడదని ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరు పిల్లలకు తెలియచేయాలని తెలిపారు. శుక్రవారం ఆషాడ బహుళ భాగ్యం రోజున బాబా వారికి 108 కలిశాలతో అభిషేకాలు నిర్వహిస్తారని తదనంతరం మహా పూర్ణహతి కల శోద్వాసన మాల దీక్ష విసర్జన పండితుల ఆశీర్వచనం ఉంటాయని తెలిపారు. అనంతరం విచ్చేసిన భక్తులకు మహా అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు గురు పౌర్ణమి పురస్కరించుకొని అన్నప్రసాద కార్యక్రమానికి రామినేని వరాలమ్మ కుమారుడు కోడలు నాగేశ్వరరావు నర్మద మనవడు మనవరాలు కార్తీక్ ఈశ్వర్ కారుణ్య రూ25000. విరాళంగా అందజేశారు. అన్నదాన కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో అన్న ప్రసాదం స్వీకరించారు. మందిరంలో అన్నదాన కార్యక్రమానికి మూడు కౌంటర్లు ఏర్పాటు చేశారు మహిళా కౌంటర్ ను 5వ వార్డు మాజీ కౌన్సిలర్ శ్రీమతి మాదినేని సునీత ప్రారంభించారు. పురుషుల కౌంటర్ లలో మందిర కోశాధికారి లగడపాటి బోస్. సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి, మిద్దె సుబ్బారావు, నల్లమోతు వెంకటేశ్వరరావు ప్రారంభించారు. మందిరంలో జరిగిన లడ్డు వేలం పాటలో శ్రీకృష్ణ మెటల్ స్టోర్స్ అధినేత మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు పాల్గొని రూ5.216 లకు అందుకున్నారు. అన్నప్రసాద కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపామురళీకృష్ణ, లయన్స్ ఐ హాస్పిటల్ నిర్వాహకులు ఉండ్రు శ్యాంబాబు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వై బుచ్చి రామారావు, గజ్జల కృష్ణమూర్తి, డి సత్యనారాయణ, నాళ్ళ అప్పారావు, చెరుకూరి శ్రీనివాసరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు, ఏలూరి నరసింహారావు, నూకల ప్రసాద్ రావు, మిట్టపల్లి సత్యంబాబు, నల్లమోతు లక్ష్మీనారాయణ, నూకల అన్నపూర్ణ రాయలఅన్నపూర్ణ రాయలరోజ గుంటి పద్మ మిట్టపల్లి నరసింహారావు సరిపుడి రాము హరిహర అయ్యప్ప క్షేత్రంలో చైర్మన్ కొప్పురావూరి వెంకటకృష్ణ సెక్రెటరీ రంగా జనార్దన్ రావు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి



**నర్సంపేట, జులై 10(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రజాస్వామిక వేదిక ఆధ్వర్యం లో యుద్ధం ఎవరి కోసం అను అంశంపై ఈనెల 13న జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రేటర్ కార్యదర్శి రాచర్ల బాలరాజు, సిపిఐ ఎంఎల్ జిల్లా నాయకులు మోడెం మల్లేశం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు నున్న అప్పారావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి, ఇనాం సంస్థ జాతీయ కార్యదర్శి మహమ్మద్ అబ్దుల్ అలీ జుబేర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య లు పిలుపునిచ్చారు. ఓంకార్ భవన్ లో ఆయా పార్టీల బాధ్యులు సమావేశమై రాష్ట్ర సదస్సు పోస్టర్ ను గురువారం ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ సదస్సు నగరంలోని ఎల్బీనగర్ లో ఉన్న అబ్బూస్ ఫంక్షన్ హాల్ లోమధ్యాహ్నం 12 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ వినాయక రెడ్డి అధ్యక్షత వహిస్తారని వక్తలుగా టిఎస్డిఎఫ్ రాష్ట్ర కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్,సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి టి శ్రీనివాసరావు,ఇనాం సంస్థ జాతీయ అధ్యక్షులు కృష్ణప్రసాద్,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర అధికార ప్రతినిధి జే చలపతిరావు ,ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి,సిపిఐ ఎంఎల్ రాష్ట్ర నాయకులు గుర్రం విజయ్ కుమార్,ఆర్ఎస్పి రాష్ట్ర కార్యదర్శి జానకి రాములు,సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆరెల్లి కృష్ణ,సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా,భారత్ బచావో రాష్ట్ర నాయకులు వెంగల్ రెడ్డి,తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్,టి ఎస్ డి ఎఫ్ రాష్ట్ర నాయకులు నైనాల గోవర్ధన్ లు ప్రసంగిస్తారని తెలిపారు. ప్రపంచ శాంతి కోసం జరుగుతున్న ఈ సదస్సును వివిధ వర్గాల ప్రజలు జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు గోనె కుమారస్వామి సిపిఐ ఎంఎల్ నాయకులు భైరబోయిన ఐలయ్య, హరిబాబు ఖాజా అస్లాం, గంటా శంకర్,సుమన్,వీరన్న,రాజేందర్,సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుపూర్ణిమ వేడుకలు



ములుగు ప్రతినిధి, (నినాదం): ములుగు జిల్లా కేంద్రంలోని షిరిడి సాయిబాబా మందిరంలో గురు పూర్ణిమ వేడుకలు భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అందులో భాగంగా బాబాకు అభిషేకం, సుదర్శన హోమం, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ వ్యవస్థాపకులు డా" ఆకుల రజిని ప్రవీణ్ కుమార్, జితేంద్ర సాయి తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని నలుమూలల నుండి భక్తులు హాజరై భక్తిశ్రద్ధలతో పూజాలలో పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం



**చింతపల్లి, జూలై 10 (నినాదం)** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో గురువారం చిన్నారులకు అక్షరాభ్యాస వేడు కలను ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా సూపర్వైజర్ పార్వతి చిన్నారుల చేత అక్షరాలు దిద్దించారు. అనంతరం మిఠాయి లు పంపిణీ చేశారు.

## క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు



**భీమదేవరపల్లి జూలై 10 (నినాదం):** మండలంలోని వంగర ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో క్షయ వ్యాధి పై అవగాహన మరియు నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వంగర ప్రభుత్వాసుపత్రి వైద్య అధికారులు డాక్టర్ రుబీనా, డాక్టర్ రెహమాన్ లు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అప్పయ్య, డిటిసి ఓ డాక్టర్ హిమబిందు ల ఆదేశాల మేరకు టీ బి నిర్మూలన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వంగర ప్రభుత్వాసుపత్రి పరిధిలోని మాణిక్య పూర్ గ్రామంలోని టిబి వ్యాధిగ్రస్తులకు గురువారం రోజు ముల్కనూరులోని సుధాకర్ హాస్పటల్లో ఉచితంగా చాతి ఎక్స్ రే చేయించడం జరిగిందని అన్నారు. టీ బి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ వైద్య పరీక్షలు చేయించినట్లు తెలుపుతూ, క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఈ సందర్భంగా వంగర ఆసుపత్రి వైద్యులు పిలుపునిచ్చారు.

### కెనాల్ భూ నిర్వాసిత

## రైతులతో ఆర్డీఓ సమావేశం



**భీమదేవరపల్లి జూలై 10 (నినాదం):** హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం తహసి ల్దార్ కార్యాలయంలో గౌరవెల్లి ప్రాజెక్టు కు సంబంధించిన కెనాల్ కాల్వల భూ నిర్వాసిత రైతులతో హనుమకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. గౌర వెల్లి ప్రాజెక్టు ద్వారా మెట్ట ప్రాంతమైన భీమదేవరపల్లి మండలానికి సాగునూరు తీసుకురావడం కొరకు గత కొద్ది రోజుల క్రితం డిస్ట్రిబ్యూషన్ కెనాల్ సర్వే రెవెన్యూ అధికారులు పూర్తి చేశారు. గురువారం రోజు మండలంలోని వంగర, ముల్కనూర్, ముస్తఫా, ముత్తారం, కొత్తకొండ, మల్లారం, గట్ల నర్సింగాపూర్ గ్రామాల భూ నిర్వాసిత రైతులతో సమావేశమై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి తహసిల్దార్ బి రాజేష్, ఇరిగేషన్ డి ఈ చైతన్య, ఏ ఈఈ మహేందర్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలి

**బీసీ డిక్లరేషన్‌ను ప్రభుత్వం అమలు చేయాలి**

**ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద బీసీల మహాధర్నా**

**బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు**



**ఎల్కతుర్తి, జూలై 10:( నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకార స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని బీసీ ప్రజాప్రతినిధుల ఫోరం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు గడిల కుమార్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, సంఘం జేఏసీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య, ప్రధాన కార్యదర్శి ప్రణీత్ చందర్లు ఎల్కతుర్తిలో విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్రంలోని బీసీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి బీసీపీఎఫ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ముందు బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి ప్రభుత్వము గద్దెనెక్కి కాలయాపన చేస్తుందన్నారు. పార్టీ తరుపున రిజర్వేషన్లు ఇస్తామని చెప్పడం బీసీలను మోసం చేయడమేనన్నారు. 42శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాత స్థానిక ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. బీసీ సామాజిక వర్గానికి మొత్తం జనాభా సర్వే నిర్వహించాలని, 33శాతం మహిళ రిజర్వేషన్లలో కూడా బీసీ మహిళలకు ఇవ్వాలని, మాట తప్పి జీవోల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే బీసీ వర్గాల ఆగ్రహానికి గురికాకతప్పదని హెచ్చరించారు. స్టేట్ కార్పొరేషన్ చైర్మన్లలో 42శాతం బీసీలకు ఇవ్వాలన్నారు. తమ డిమాండ్లను ప్రభుత్వం అమలు చేయని పక్షంలో పార్టీలకు అతీతంగా బీసీ ప్రజాప్రతినిధులతో పాటు సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 15న ఇందిరాపార్క్ వద్ద వార్డు మెంబర్ మొదలుకొని ఎమ్మెల్యే, ఎంపీల వరకు బీసీ ప్రజాప్రతినిధులు, సంఘాలు, అన్ని పార్టీలతో కలిపి ఆందోళన నిర్వహిస్తామన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే సకల జనుల సమ్మె తరహాలో ఉద్యమం చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అనంతరం బీసీల మహా ధర్నా పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుప్ప ప్రకాశ్, వల్లూరి వీరేశ్, నవీన్ సాగర్, రాజేశ్, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు తంగెడ నగేశ్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, నాయకులు మునిగడప శేషగిరి, చెవుల కొమురయ్య, స్థానిక సర్పంచ్ లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## దిండా వాగులో యువకుడు గల్లంతు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జూలై 10(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానెపల్లి మండలం దిండా వాగులో యువకుడు గల్లంతైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. 'మండలంలోని కేతిని గ్రామానికి చెందిన సెడ్మక తిరుపతి- అమృత దంపతులకు నలుగురు సంతానం. పెద్ద కుమారుడైన సుమన్(18) ఇటీవల ఇంటర్మీడియట్ పూర్తి చేశాడు. డిగ్రీలో చేరేందుకు ఇటీవలే ఆన్లైన్లో ధరఖాస్తు చేసుకున్నాడు. రెండు, మూడురోజుల్లో కళాశాలకు వెళ్తానని ఇంట్లో చెప్పాడు. గురువారం దిండా గ్రామ సమీపంలో గల వారి వ్యవసాయ చేనుకు స్నేహితులతో కలిసి దిండా వాగు దాటి వెళ్లాడు. తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు దిండా వాగు ఉధృతి పెరిగింది. స్నేహితులతో కలిసి వాగు దాటుతున్న క్రమంలో వరద నీటి ప్రవాహానికి సుమన్ గల్లంతయ్యాడు. మిగతా ముగ్గురు స్నేహితులు అతికష్టం మీద వాగు దాటి ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డారు. వెంటనే ఆ యువకులు సుమన్ గల్లంతయిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న కుటుంబీ కులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. అప్పటికే సుమన్ వాగులో గల్లంతయినట్టు యువకులు కుటుంబ సభ్యులకు వివరించారు. కొన్ని గంటల ముందే ఇంటి నుండి బయలుదేరిన తమ కుమారుడు గ్రామ సమీపంలోని వాగులో గల్లంతయ్యా డని వార్త విన్న కుటుంబీకులు జీర్ణించుకోలేకపోతు న్నారు. ఘటన స్థలం వద్ద కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. ఉన్నత చదువులు చదివి తమ కష్టాలు దూరం చేస్తాడనుకున్న కుమారుడు వాగులో గల్లంతయ్యాడని తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించిన తీరు అందరినీ కలిచి వేసింది. విషయం తెలుసుకున్న ఎస్ఐ నరేష్ ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు. ఒకవైపు వరద ప్రవాహం, మరోవైపు వర్షం కారణంగా యువకుని గాలింపు చర్యలు చేపట్టలేక పోయామని, గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు చేపడతామని ఎస్ఐ వివరించారు.

## చెన్నూర్ కోర్ట్‌లో వన మహోత్సవం





**చెన్నూర్ జూలై 10 (నినాదం):** చెన్నూరు లో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి పర్వతనేని రవి విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు ఈ సందర్భంగా చెన్నూర్ బార్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా అవి పెరిగి, పెద్దయి ఎంతో మందికి నీడనిసస్తాయని తెలిపారు మానవ మడగడకు, మానవాళికి చెట్లు ఉపకరిస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వన మహోత్సవంలో భాగస్వాములు కావాలని కోరారు..

## పాట్నా పూర్‌లో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు



ఆసిఫాబాద్, జూలై 10(నినాదం): జైన్నూర్ మండలంలోని పాట్నా పూర్ లో గురువారం గురుపౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా సమాధి దర్శించుకునేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి వందలాది మంది భక్తులు తరలివచ్చి బాబా సమాధిని సందర్శించుకున్నారు. ఈ సందర్భంగా బాబా సంస్థాన్ అధ్యక్షుడు కేశవరావు భక్తులు ఉద్దేశించి మాట్లాడారు ప్రజలు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ. బాబా చూపిన ఆధ్యాత్మికతను అలవర్చుకోవడం ద్వారా సుఖసంతోషాలు చేకూరుతాయని ఆయన హితబోధన చేశారు. వచ్చిన భక్తులు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జైన్నూర్ సీఐ రమేష్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మహారాష్ట్ర మాజీ ఎమ్మెల్యే శాసనే నాందేవ్. ఆంధ్ర సంఘం జిల్లా అధ్యక్షుడు ముఖడే విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## ఐ.టి.ఐ శిక్షణతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

**-బాలుర ఐ.టి.ఐ ను సందర్శించిన ఎమ్మెల్యే**



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 10 (నినాదం) :** ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే పారిశ్రామిక శిక్షణ సంస్థలను నిరుద్యోగ, యువతీ యువకులు, విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని బోధన్ శాసన సభ్యులు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఆయన గురువారం నిజామాబాద్ పట్టణంలోని శివాజీనగర్ లో గల ప్రభుత్వ బాలుర ఐటిఐను సందర్శించారు. టర్నర్, ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, స్టెనో తదితర ట్రేడ్ లకు సంబంధించిన వర్క్ షాప్ లు, తరగతులకు వెళ్లి నిశిత పరిశీలన జరిపారు. వివిధ ట్రేడ్ లలో అందిస్తున్న శిక్షణ తీరు గురించి, అందుబాటులో ఉన్న యంత్ర పరికరాల గురించి ప్రిన్సిపాల్ యాదగిరిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఐటిఐలలో చేరిన వారికి మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా నాణ్యతతో కూడిన శిక్షణ అందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులతో మమేకమై, వారికి అందిస్తున్న శిక్షణ తీరుతెన్నుల గురించి వాకబు చేశారు. స్కిల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఐ.టి.ఐ శిక్షణకు ఎంతో ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వీటికి అనుసంధానంగా నేటి పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా అధునాతన కోర్సులలో శిక్షణ ఇప్పించేందుకు అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ లను కూడా ప్రభుత్వం నెలకొల్పిందని గుర్తు చేశారు. ఐటిఐ లలో శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రైల్వే, బీడీఎల్, మిధాని వంటి కేంద్ర ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగ అవకాశాలు లభించడమే కాకుండా, సొంతగా పరిశ్రమలు స్థాపించుకునేందుకు, ప్రైవేట్ రంగంలో ఆకర్షణీయ వేతనాలతో బహుళ జాతి పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు పొందవచ్చని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన సాంకేతిక విద్యను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి, యువతలో సాంకేతిక నైపుణ్యాలను మెరుగుపరచాలని కృతనిశ్చయంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు అయిన వారు నేరుగా ఐటిఐ లలో ప్రవేశాలు పొంది, తాము ఎంచుకున్న కోర్సులలో శిక్షణ పొంది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కించుకోవచ్చని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి ప్లేస్ మెంట్ ల కోసం టాటా వంటి ప్రముఖ కంపెనీలతో కూడా ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ప్రభుత్వ తోడ్పాటును విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ ఐటిఐలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఐ.టి.ఐ ఇన్స్ ట్ర క్టర్ లు ఉన్నారు.

## ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలి

**-కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ,జూలై 10 ( నినాదం)** జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిన పోస్టుల భర్తీ కొరకు వచ్చిన దరఖాస్తులు, ధ్రువపత్రాల పరిశీలన పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రం సమీపంలోని అంకుశాపూర్ లో గల ప్రభుత్వ వైద్య కళాశాలలో అవుట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ కొరకు వచ్చిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పద్ధతిన పోస్టుల భర్తీ కొరకు అందిన దరఖాస్తులను పారదర్శకంగా పరిశీలించి అర్హత కలిగిన వారిని ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు పాల్గొన్నారు

